మూఢత్వం,పామరుల్లోనే కాదు, చదువరుల్లోను, పాలకుల్లోనూ బలంగానే ఉండటాన్ని నిరసిస్తూ ,మీడియాలో వాటికీ వ్యతిరేకమైన,విజ్ఞాన ప్రచారాన్ని చేసింది. మా.వి.వే నడుపుతున్న అక్షర చైతన్య దీపిక, "స్వేచ్ఛాలోచన" పత్రిక లో ఇందుకు సంబంధించిన ఎన్నో గొప్పరచనలను మనం చూడవచ్చు. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 51 ఏ (హెచ్) మానవవాదాన్ని ప్రచారం చేయటం భారతీయపౌరుని బాధ్యత గా సూచించింది. మానవ వికాస వేదిక ఆ బాధ్యతను భుజాన వేసుకొని ఎదురయ్యే కష్ట, నష్టాలకు వోర్చుతూ, ఆర్థిక ఇబ్బందులను భరిస్తూ , అంకితమైపనిచేసే కార్యకర్తల బలంతో ముందుకు సాగుతున్నది. ఇలాంటి నిస్వార్ధ పూరిత ప్రజా చైతన్య సంస్థ ఇపుడు మా హుజురాబాద్ పట్నంలో మహాసభలను జరుపు కోవ టాన్నిమేము ఒక గౌరవంగా భావిస్తున్నాం.

రెండు రోజులపాటు జరగనున్న ఈ సభల్లో నేటి సమాజానికి ముఖ్యమైన పలు అంశాలు చర్చకు వస్తు న్నట్లు కార్యక్రమ కరపత్రం వివరిస్తున్నది. ఘనత వహించిన మా నియోజకవర్గ ప్రజాప్రతినిధి, నిరంతర ప్రజా సేవకుడు, రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి ఐన మాన్యులు ఈటల రాజేందర్ గారు; మా హుజురాబాద్ లో పుట్టి, పెరిగి, ఇక్కడి హైస్కూల్లో , కాలేజిలో చదివి,గొప్ప శాస్త్రవేత్తగా తెలంగాణా కీర్తి పతాకాన్ని ప్రపంచమంతటికీ కనుపింప చేసిన మాన్యులు,డాక్టర్ సి.హెచ్ .మోహనరావు గారు; వరంగల్ ఎన్.ఐ.టి.సీనియర్ ప్రొఫెసర్ గా ఉంటూ జనవిజ్ఞానాన్ని ఈనాడు, చెకుముకి వంటి పత్రికల ద్వారా ప్రజలకు అందిస్తున్నగౌరవనీయ ఏ.రామచంద్రయ్య గారు; తాను కేవలం ఒక సాంస్కృతిక కార్యకర్తను మాత్రమేనని చెప్పుకుంటూ మహిళల హక్కులకోసం , ప్రగతిశీల భావాల వ్యాప్తికోసం మీడియా ద్వారా, శిక్షణా తరగతులద్వారా అలుపు లేకుండా మానవీయ సంస్కృతిని ప్రచారం చేస్తున్న గౌరవనీయ పి.దేవి గారు; భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, బాబా సాహెబ్ అంబేద్కర్ భావజాల వ్యాప్తికోసం శ్రమిస్తున్న ఆలిండియా సమతా సైనిక దళపతి ఎస్.చంద్రయ్య గారు; జనవిజ్ఞాన వేదిక , ఏ.ఐ.పి.ఎస్.ఎన్. నాయకునిగాతన నిబద్ధతను చాటి , ప్రజా సైన్సు ప్రచారాన్ని తన జీవితలక్ష్యంగా ఎంచుకున్నటి.రమేష్ గారు; ఈ సభల్లో హ్యూమనిస్ట్ జీవన సాఫల్య పురస్కారాన్ని అందుకోబోతున్న మా.వి.వే కేంద్ర ఉపాధ్యక్షుడు ఎస్.విక్రమ్, స్వరాజ్యలక్ష్మి దంపతులు; మా.వి.వే.కేంద్ర కమిటీ నాయకులు సాంబశివరావు, ఎం.ఎస్.ఎస్.మూర్తి, పి.సత్తయ్య గారలు; సంస్థ పి.ఆర్.ఒ. తుమ్మా భాస్కర్ గారు కూడా తమ ప్రసంగాల ద్వారా పలు అంశాలపై మానవవాద దృక్పథాన్ని మన ముందుంచబోతున్నారు. రాష్ట్రకమిటీ నాయకులు,తెలంగాణాలోని అన్నిజిల్లాల నాయకులు, ఆంధ్రప్రదేశ్ మా.వి.వే. నాయకులు, భావసారూప్యత గల పలువురు మిత్రులు కూడా ఈ సభల్లో తమ సందేశాలను వినిపిస్తారు. వీరందరికీ మరొకసారి హృదయ పూర్వక ఆహ్వానాన్ని పలుకుతున్నాం. దేశమంతటా ప్రస్తుతం నెలకొన్న సాంఘిక , ఆర్థిక , సాంస్కృతిక రుగ్మత లన్నిటిపై ఈ మహాసభలు చర్చించి సభికులకు సరైన దిశను, అవగాహనను అందించ గలవని ఆశిస్తున్నాం.

తెలంగాణా అభివృద్ధి కోసం మానవవాదం ఎలా తోడ్పడగలదో, అందుకు ఎటువంటి కార్యాచరణ అవసరమో ఈ మహాసభలు రూపొందించుకుంటాయని నమ్ముతున్నాం. తెలంగాణా సమగ్ర అభివృద్ధిలో భాగంగా ప్రజానీకంలో గాఢంగా అలుముకొని వున్న మూఢత్వం తొలగాలంటే వైజ్ఞానిక ప్రచారం మానవవాద దృక్పథంతో జరగాలి. అందుకు గాను, మానవ వికాస వేదిక చేపట్టే అన్ని కార్యక్రమాలకు మా సహాయ సహకారాలు ఎల్ల వేళలా ఉంటాయని హామీ ఇస్తూ ఈ రెండు రోజుల సభలు జయప్రదం గావాలని ఆకాంక్షిస్తున్నాం. ధన్యవాదాలు.

14-12-2019, - అవునూరి సమ్మయ్య

హుజురాబాద్. మహాసభల ఆహ్వాన సంఘం